శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కార్పొరేటర్ శ్రీనివాసరావుతో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

భాగ్యనగర్‌కాలనీ: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్, అడ్డగుట్ట కాలనీల్లో రూ.39.98 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. హైదర్‌నగర్ పరిధిలోని కాలనీల్లో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించడమే ధ్యేయంగా సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీవాసులతో కార్పొరేటర్ సమావేశం



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో అసోసియేషన్ కార్యాలయం వద్ద కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులతో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శనివారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణల సహకారంతో తమ కాలనీలో దాదాపు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు నిర్మాణం చేయించాలని వారు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీధరరెడ్డి, రామారావు, ఆంజనేయులు, శ్రీనివాస, అనిల్, జైహింద్, శంకర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘దేశభద్రతకు పటిష్ట పునాదులు వేసిన ఘనత వాజ్‌పేయిదే’



మాట్లాడుతున్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి 98వ జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో గుడ్ గవర్నెన్స్‌పై ఔత్సాహిక విద్యార్థులచే ప్రసంగ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హాజరై ఉత్తమ ప్రసంగాన్ని అందించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాంతారావు మాట్లాడుతూ.. ప్రధానిగా దేశానికి విశేష సేవలందించి దేశభద్రతకు పటిష్టమైన పునాదులు వేసిన ఘనత వాజ్‌పేయిదే అన్నారు. కార్యక్రమంలో మూసాపేట బీజేపీ కార్పొరేటర్ మహేందర్, బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అరుణ్, బీజేపీ నేతలు శ్రీకర్‌రావు, వినోద్ కుమార్‌గౌడ్, మనోహర్, శేఖర్‌గుప్తా, కుమార్‌యాదవ్, దయాకర్‌రావు పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కార్పొరేటర్ నర్సింహయాదవ్ పుట్టిన రోజు వేడుకలు



ముద్దం నర్సింహ యాదవ్‌కు విష్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు



కార్పొరేటర్‌కు తల్వార్‌ను అందించిన సిక్కులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి కాలనీల సంక్షేమ సంఘాలు, బస్తీల అసోసియేషన్లు, కుల సంఘాల నాయకులు పుట్టిన రోజు కేక్‌లను ఆయన చేత కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం డివిజన్ ప్రజలు, నాయకులు. శ్రేయోభిలాషుల మధ్య ఎంఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్టిన రోజు కేక్‌లను కార్పొరేటర్‌చే కట్ చేయించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎంఎంఆర్ గార్డెన్ పండగ వాతావరణంను తలపించింది. ఈ సందర్భంగా అంజయ్యనగర్ అంజయనేయ స్వామి ఆలయ వేద పండితులు, వివిధ చర్చిల పాస్టర్లు ఆశీర్వచనాలు అందించారు. మాజీ బోర్డు మెంబర్ పాండుయాదవ్, నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, హరినాథ్, బుర్రి యాదగిరి, గడ్డం నర్సింగ్‌రావు, కర్రె లావణ్య, పోచయ్య, గోపాల్ ముదిరాజు, ఐలయ్య, కనకరాజు, సంతోష్ యాదవ్, రాజుగౌడ్ గణేష్, ముద్దం మల్లికార్జున్‌యాదవ్, కృష్ణాయాదవ్, డాక్టర్ అందె సుదాకర్ మహిళ నాయకురాళ్లతో పాటు వేలాది మంది అభిమానులు కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



క్రీడలు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానిస్తూ..



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- సింగోటం రామన్న జన్మదినం సందర్భంగా ఓపెన్ టెన్నిస్, క్రికెట్ క్రీడల నిర్వహణ
- ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓల్డ్‌బోయిన్‌పల్లి: నియోజకవర్గంలోని క్రీడకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన వసతులు కల్పిస్తున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలో సింగోటం రామన్న జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఓపెన్ టెన్నిస్, క్రికెట్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో రాణిస్తూ కూకట్‌పల్లితో పాటు దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో క్రీడల కోసం కల్పిస్తున్న సదుపాయలను క్రీడాకారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఓపెన్ టెన్నీస్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు బాబ్లూ తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



సతీష్ గౌడ్‌తో కలిసి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్: యూజీడీ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయితే దీన్‌దయాల్ నగర్‌లో నెలకొన్న వరద సమస్య తీరుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్ దీన్‌దయాల్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి రూ.19 లక్షల నిధులతో చేపట్టనున్న యూజీడీ పైప్‌లైన్ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కె.బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, పి.సతీష్, నాగరాజు, రాజేష్, సాయులు, రవీందర్, మీన, సురేందర్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, అశోక్, రాజేశ్వర్‌రెడ్డి, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సరం 2023 శుభాకాంక్షలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా యువత ఈ న్యూఇయర్ వేళా సరికొత్త ప్రణాళికలతో మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని, అనుకున్న లక్ష్యాలను సాధించి ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని, పాడిపంటలతో రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

నేడు నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

కూకట్‌పల్లి: నెట్‌బాల్ 5వ రాష్ట్ర స్థాయి క్రీడలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా క్రీడాకారుల ఎంపిక జరగనుంది. ఎంపికైన క్రీడాకారులు జనవరిలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా నేడు(ఆదివారం) సాయంత్రం 4గంటలకు బొల్లారంలోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో జరగనున్న ఈ ఎంపిక జరగనుందని జిల్లా నెట్‌బాల్ సెక్రెటరీ ఇ.ప్రకాష్ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్: 9573556026 నంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

శుభాకాంక్షలు

కూకట్‌పల్లి: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని భాషా పండితులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ పక్షాన జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వీఎస్‌ఎస్‌సీఎస్ శర్మ, రోహిత్‌కుమార్‌లు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న సందర్భంలో కోర్టు సమస్యలు అన్ని నెరవేరి పదోన్నతులకు మార్గం సుగమం కావాలని, భాషా పండితుల కలలు నిజం కావాలని ఈ ఏడాదిలో పదోన్నతులు తీసుకొని పనికి పనిచేస్తూ ఇంకా మంచి సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వం పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసి పదోన్నతులు అందేటట్లుగా చర్యలు చేపడతారని వారు ఆశించారు.

భైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి



ఫిర్యాదు చేస్తున్న ఏకాంత్ గౌడ్,విద్యాకల్పన

ఆల్విన్‌కాలనీ: అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం బీజేపీ నాయకులు ఏకాంత్‌గౌడ్, విద్యాకల్పన ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కొడంగల్‌లో నిర్వహించిన అంబేడ్కర్ సభలో అయ్యప్ప స్వామి, హిందూ దేవుళ్లపై మూర్ఖుడు భైరి నరేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హిందువులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ: డివిజన్ పరిధిలో రూ.1.68 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. కేపీహెచ్‌బీ ఫేజ్-3లో రూ.31లక్షలతో జేఎన్‌టీయూ రోడ్డు నుంచి రాఘవేంద్ర హోటల్ రమ్యాగ్రౌండ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులకు, రూ.21 లక్షలతో షటిల్ కోర్టు కాంపౌండ్ వాల్ ఫెన్సింగ్ పనులు, రూ.27 లక్షలతో ఎల్ఐజీ 12వ బ్లాక్ ఎదురుగా లైబ్రరీ పార్కు వరకు కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు, రూ.23 లక్షలతో ఎల్ఐజీ 7వ బ్లాక్ ఎదురుగా పార్కు కాంపౌండ్ వాల్, ఐరన్ ఫెన్సింగ్ పనులు, రూ.20 లక్షల వ్యయంతో ఫేజ్-3లో ఎల్ఐజీ 5వ బ్లాక్ ఎదురుగా చిన్నారుల పార్కులో పరికరాలు ఏర్పాటు, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు, ఎస్ఎస్ కాలనీ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, అదేవి ధంగా రూ.8.50 లక్షలతో సీబీసీఐడీ కాలనీ మోడల్ మార్కెట్ వెనకాల పార్కు అభివృద్ధి కొరకు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

- మహా పడిపూజలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి



మహాపడిపూజలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, మురళీధర్‌రావు, రాజగోపాల్ రెడ్డి, వద్దేపల్లి రాజేశ్వరరావు దంపతులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయం 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు దేదీప్యమానంగా జరిగాయి. ఆలయ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ అరుణ్ గురుస్వామి పర్యవేక్షణలో వేద మంత్రాల సాక్షిగా వైభవోపేతంగా జరిగాయి. అనంతరం అన్నదాన సమారాధన జరిపారు. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, మధ్యప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, వివిధ పార్టీల నేతలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.